నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 26, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్ రెడ్డి తో చల్లా వంశీచంద్ రెడ్డి భేటీ

నవతెలంగాణ -మహబూబ్ నగర్



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి భేటీఅయ్యారు. గురువారం హైదరాబాదులో జరిగిన భేటీలో పాలమూరు జిల్లాలో అభివృద్ధిపై ఇరువురు సుదీర్ఘ చర్చ చేసారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టాల్సిన నిధులు, అను మతులపై చర్చించారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా, పాలమూరు బిడ్డగా పాలమూరు జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ప్రత్యేకించి జిల్లాలో సాగునీరు, ఉద్యోగ ఉపాధి కల్పన, మెరుగైన విద్య ఆరోగ్య వసతుల కల్పనపై, రైల్వే లైన్లు, రోడ్ల నిర్మాణం మరియు పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు.

ప్రశ్నిస్తే తత్వం నేర్చుకున్నది ఓటు ద్వారానే : తహసీల్దార్

నవ తెలంగాణ- మిడ్జిల్



ప్రజలు ,యువకులు అధికారులను ప్రశ్నించే తత్వం నేర్పింది ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని తహసీల్దార్ రాజు నాయక్ అన్నారు. గురు వారం ప్రపంచ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కళాశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. సమాజంలో మార్పు రావాలంటే ఓటును నోటుకు అమ్ముకోకుండా నిజాయితీ పరులకు నిర్భయంగా ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటయ్య,రెవెన్యూ సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండేడ్ ,చింతకుంట తండాలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని పల్లె ప్రకృతి వనాన్నిపంచాయితీ భవనాన్ని గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని మన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు నడుస్తుందన్నారు.. ప్రజల ప్రాణాలనే లక్ష్యంగా పెట్టుకొనిపల్లె పల్లెలలో ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్మిస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ రేణుక భాస్కర్ నాయక్, గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్,మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి, కే వెంకట్ రెడ్డి, వెంకట్ నాయక్, మురళీధర్ రెడ్డి , కేతిరెడ్డిపల్లి ఎంపీటీసీ స్నేహలత వివిధ గ్రామాలకు చెందిన పలువురు, గుండెడు. చింతకుంట తండా పాలకవర్గం ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది ,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

'మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలి '

నవ తెలంగాణ-మిడ్జిల్

మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు తప్ప రాజ్యాధి. కారంలో బీసీలను ఇవ్వడం లేదని 100కు 52 శాతం ఉన్న బీసీలు ఐక్యత అయితే అన్ని స్థానాలు బీసీ నాయకులే గెలుపొందుతారని అఖిలభారత దోబీ సాంగ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బీసీ నాయకులు కచనపల్లి చెన్నయ్య పల్లె శ్రీనివాసులు కానుగుల శీను తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప బీసీలకు ఎలాంటి రాజకీయ లబ్ధి చేకూర్చటం లేదు అని ఆరోపించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని అన్ని రాజకీయ డిమాండ్ చేశారు. భారత దేశంలో పార్లమెంటు ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికలు నిర్వహించగా కేవలం మూడుసార్లు మాత్రమే బీసీలకు టికెట్లు కేటాయించారని తెలిపారు. దేశ జనాభాలో రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలం చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో రాజకీయ పార్టీలు దాని అలుసుగా వాడుకొని బీసీలను అనిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.లేనిపక్షంలో బీసీల అందరినీ ఏకం చేసి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో మిడ్జిల్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

28న అమీషా రాక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈ నెల 28న జరిగే క్లస్టర్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. గురువారం ఆయన పర్యటన కోసం రెడ్డి కన్వెన్షన్ హాల్ ని పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎపి జితేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి , రాష్ట్ర కోశాధికారి పాలమూరు మోడీ శాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షతను ఇంటి నుండి అరికట్టాలి

నవతెలంగాణ- మిడ్జిల్

స్త్రీ ,పురుషుడు అనే తేడా లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఇంటి నుండే అరికట్టాలని అధ్యాపకులు చెప్పే ప్రతి పాఠాన్ని విద్యార్థులు ఏకాగ్రతతో వెంటనే భవిష్యత్తులో స్థిరపడతారని మండల నోడల్ అధికారి వెంకటయ్య విద్యార్థులకు సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని వస్పుల ప్రాథమిక పాఠశాల నలుగురు విద్యార్థులు జాతీయ బాలిక పుష్కరాలకు ఎంపిక కావడంతో గురువారం విద్యార్థులను ఆయన అభినందించారు. బాల్య వివాహాలు అనే అంశంలో ఐదవ తరగతి విద్యార్థులు అక్షిత, కావ్య, వ్యాసరచన పోటీలలో బాల కార్మికులు అనే అంశంలో శ్రీలేఖ, అర్చన ఎంపికై జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం పాఠశాలకు గ్రామానికి మండలానికి విద్యార్థులు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మోహన్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌతమి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నిరసనలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలకు రైతు కార్మిక సంఘాలు పిలిపించినట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. గురువారం ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయం జరిగింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ,వ్యవసాయ ,కూలీల ,వ్యతిరేక నిర్ణయాల కారణంగా జరుగు పారిశ్రామిక, గ్రామీణ బంధు, జయప్రదం చేయాలని సీఐటీయూ , ఏఐటీయూసీ, టిఎన్టియుసి, ఐఎన్ టీయూసి, ఐ ఎఫ్ టి యు, హెచ్ఎంఎస్ తదితర కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, టిఎన్టియుసి జిల్లా కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం రామ్మోహన్, ధన్వాడ రాములు వరదగాలన్నలు సంయుక్తంగా ప్రసంగించారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదాం చేయాలని కొరారు. ఫిబ్రవరి 16న మండల జిల్లా కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో బంధు జరపాలని. జిల్లాలో సమ్మెను విజయవంతం చేయాలని పై సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

దక్కని రాజ్యాంగ ఫలాలు

- ఘనతంత్రం అభివృద్ధి తంత్రం
- 75 ఏళ్లువస్తున్నా... పేదోడికి అందని పథకాలు
- అక్షరాస్యత, ఉద్యోగాలు, ఉపాధి కల్పన కరువు
- ఉపన్యాసాలు తప్ప ఉపాధి శూన్యం

1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 75 ఏళ్ల కావస్తున్నా... రాజ్యాంగాన్ని మార్చడంలో పాలకులు చూయిస్తున్న ప్రయత్నం దాన్ని అమలు చేయడంలో చూపడం లేదు. ప్రతిఏటా ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా దేశానికి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగం ద్వారా స్వేచ్చా వాధులు,విద్యా, ఉద్యోగాలు, ప్రశ్నించే హక్కును పొందామని మన నాయకులు చెబుతారు. ఏడు దశాబ్ధాలు కావస్తున్నా... నేటికీ రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు.దీంతో నేటికి అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కడం లేదని మహిళలు మైనార్టీలు అబద్రతకు గురైతున్నారని పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



గట్టులో (ఫైటో)

ఉమ్మడి జిల్లాలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈసందర్భంగా స్వతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన సమర యోదులను స్మరించుకుంటాం. త్యాగాలను నెమరు వేసుకుంటాం. అమర వీరుల కుటుంబాలను సన్మానిస్తాం. పోలీసుల చేత వందనం స్వీకరిస్తాం. జాతీయ జెండాలను ఎగుర వేసి వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను, సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తుంటారు. అతర్వాత వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అవార్డులు అందిస్తాం.ఏడు దశాబ్దాల పాటు రాజ్యాంగం అమలు చేయకుండా పాలకులు చూపిన వివక్ష గురించి ఎవ్వరూ.. మట్లాడరు. వెనకబాటు, నిరక్షరాస్యత, అంటరాని తనం,మహిళలపై దాడులు ఆగలేదు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత కూడా వివక్షకు గురి కావడం పట్ల పలు పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

అక్షరాస్యత : 75 ఏళ్ల స్వతంత్ర్య ఏలుబడిలో నేటికి 50 శాతానికి మించి అక్షరాస్యత సాధించలేదు. గద్వాల జిల్లా గట్టు, ఐజ, అలంపూర్ వంటి నడిగడ్డ ప్రాంతంలో 30 శాతానికి మించి అక్షరాస్యత లేదు. సాధారంగా 10వ తరగతి వరకు మించి చదివిన వారి సంఖ్య అతి తక్కువగా ఉంటుంది.నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే చెంచులు, అదివాసీలు, గిరిజనుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. బయటి ప్రపంచం తెలియకుండానే ఏళ్లతరబడి జీవిస్తుంటారు. వీరికి స్వచ్ఛమైన నీరు, ఆహారం, వైద్యం ఉండదు. కనీసం తల దాచుకోవడానికి స్వంత ఇళ్లు ఉండదు. వీరు అడవి గడ్డితో ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటారు.

ఉపాధి లేక : ఉపాధి కరువై డిగ్రీ వంటి ఉన్నత చదువులను పూర్తి చేసిన వారు సైతం ఉపాధి పనుల్లోకి పోతున్నారు. విచిత్రం ఏమంటే సర్పంచులు సైతం ఉపాధి పనులకు పోయే దయనీయ స్థితి నెలకొన్నది. ఉమ్మడి జిల్లాలో అనేక వనరులున్నాయి. విస్తారమైన అడవి, కలప, తునికి ఆకు, సిమెంటుకు అవసరమైన నాపరాతి, చెరుకు, పత్తి, అయిల్ మిల్లులకు అవసరమైన పదార్థాలు ఇక్కడ లభిస్తాయి. కాటన్ పరిశ్రమలు, చేనేత వంటి కర్మాగారాలు ఏర్పాటు చేస్తే... లక్షల మంది ఉపాధి పొందడమేగాదు... ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోంది.

గృహహింస: గృహ హింస పెరిగిపోతుంది. నిందితులకు శిక్ష పడకుండా కొంతమంది దళారులు పోలీసు అధికారులను తప్పుదొవ పట్టిస్తున్నారు. రెండు రోజుల క్రితం నాగర్‌కర్నూల్‌లోని ఓ గృహిని ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణం పాలయింది. ప్రాథమిక విచారణంలో అత్త బర్త, వేదింపుల వల్లనే చనిపోయిందనే ఆరోపణ లోచ్చాయి. మాన్ననూరులోని ఓ గిరిజన ఆశ్రమ పాంశాలలో దళిత అమ్మాయి ఏడాది క్రితం ఉరేసుకొని మృతి చెందింది. ఇటువంటి ఘటనలు ప్రతిరోజు ఎక్కడో ఒక దగ్గర జరుగుతునే ఉంటాయి. అటు అధికారులు ఇటు పోలీసులు ఉదాసీన వైఖరి వల్లనే ఇటువంటి ఘటనలు జరుగు తున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

వలసలు : తెలంగాణ వచ్చిన తర్వాతనైనా వలసలు మారుతాయని అనుకున్నాం. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత వలసలకు మారుపేరయనా పాలమూరు పేరు మారడం లేదు. ఇప్పటికీ 12 లక్షల మందికి పైగా వలసలు పోతున్నారు. నైపుణ్యం కల్గిన వారితో పాటు నైపుణ్యం లేని వారు సైతం ముంబాయి, దుబాయి, హైదరాబాద్ వంటి నగరాలకు వలసలు పోయి జీవనం సాగిస్తున్నారు. ముఖ్యంగా సాగు భూమి లేక ఉపాధి కరువై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు జిల్లా సరిహద్దులు దాటి వలసలు పోయే పరిస్థితి కనపడుతుంది.

నిరుద్యోగుల వెతలు : ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగుల వెతలు చెప్పనలవి కాదు. గత పాలకులు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని చెబితే నిరుద్యోగులు నమ్మరు. 10 ఏళ్లపాటు ఎదురు చూశారు. ఒక నోటిఫికేషన్ అయినా వేయలేదు. ఉపాధ్యాయ పోస్టుల కోసం డీఎస్సీ వేస్తామనిఊరిచ్చారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షలు లీకేజిమయం కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు నిరాశ చెందారు. పంచాయితీరాజ్, మిషన్‌బగీరథ, ఆర్అండ్‌బీ, వ్యవ సాయ, మైనింగ్ ఇలా అనేక శాఖల్లో ఖాళీలు భర్తీ చేయాల్సింది. ఇప్పటి వరకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలల్లో ఏ అమలు చేయలేదని విమర్శలున్నాయి.

ఎన్ని ఘనతంత్ర దినోత్సవాలు జరుపుకున్నా... పేదల బతుకులు మారడం లేదు

ఎన్ని ఘనతంత్ర దినోత్సవాలు జరుపుకున్నా.. పేదలకు ఒరిగేదేమి లేదు. ముఖ్యంగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత పేదోడికి న్యాయం జరగలేదు. మత తత్వ ఘర్షనలు ఆగలేదు. పేదోడు మరింత పేదోడుగా ధనవంతుడు మరింత దనవంతుడుగా మారాడు తప్ప రాజ్యాంగ ఫలాలు సమానంగా దక్కక పోగా వివక్ష కొనసాగుతోంది.

వెంకట్‌రాంరెడ్డి ,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నారాయణపేట

74 ఏళ్ల రాజ్యాంగంలో కుల నిర్మూలన జరగాలి

- గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ ఫోటో పెట్టాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



భారతదేశానికి స్వతంత్రం వచ్చి 74 ఏండ్ల గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేల కుల నిర్మూలన జరగాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలుర హాస్టల్ లో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య అధ్యక్షతన 74 ఏళ్ల రాజ్యాంగానికి ఎదురవుతున్న సవాళ్లు అని అంశంపై సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి అందించి ప్రజాస్వామ్య పాలన జరుగుతున్న నేటి తరుణంలో శుక్రవారం 74 ఏళ్ల గణతంత్ర దినోత్సవం జరుపకుంటున్నామని తెలిపారు. గణతంత్రం అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సొంతం అని మహాత్మా గాంధీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ జెండా ఎగిరిన ప్రతి చోట అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పక పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ మహా పురుషుడు రెండున్నర సంవత్సరాలుగా కష్టపడి అన్ని తానై రచించిన భారత రాజ్యాం గానికి కమిటీలు 2008 మంది ఉన్నారని 16 సార్లు సవరణలు జరిగాయని మతోన్మాదులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ రచన కమిటీలు ఏడుగురు ఉన్నప్పటికీ మొదటి పేజీ నుండి చివరి పేజి వరకు రచించిన వ్యక్తి ఒక్క అంబేద్కర్ అని వారు గుర్తు చేశారు. ప్రపంచ మేధావులలో మొదటి వ్యక్తి డాక్టర్ అంబేద్కర్‌రని వారు అన్నారు.ప్రపంచవ్యాప్తంగా నేటి వరకు ఎక్కువ పుస్తకాలు అమ్ముడుపోయి చదివినై ఒకటి దాస్ క్యాపిటల్ గ్రంథం రెండు అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన గ్రంథం అని వారు అన్నారు. నేటికీ విద్య వైద్య ఆర్థిక రంగాలలో దళితులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. భారతదేశంలో కుల నిర్మూలన జరగాలంటే నేటి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుకున్న వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో జరిగిన మూడు ఘట్టాలను అందరూ తప్పక చదవాలని వారు విజ్ఞప్తి చేశారు. నేటికీ తెలంగాణలో సెంటు భూమిలేని దళితులు 68 శాతం మంది ఉన్నారని చనిపోతే పూడ్చడానికి స్మశాన వాటికలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు చదువుకుంటున్నా విద్యార్థుల మీద భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే కర్తవ్యం ఉందన్నారు. సెమినారులో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణ మోహన్,కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు ,ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షులు భరత్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి నెల నుండే పెన్షన్స్ అమలు చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టో ప్రకారం ఫిబ్రవరి నెల నుండి పెంచిన 6000 పెన్షన్ వికలాంగులకు ఇవ్వాలని ఉచిత ఆర్టీసీ సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్యా డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు టి మధుబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య, జిల్లా అధ్యక్షులు టి మధుబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ 6000లకు పెంచి ఫిబ్రవరి నుండే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణం సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమం చేస్తామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపధ్యక్షులు కాషాప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి పి బాలేశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభు స్వామి,నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి బాబు,కృష్ణ ,మహబూబ్ నగర్ జిల్లా నాయకులు మొగులయ్య, బాను ప్రకాష్, నరేందర్, రఫిక్, మహేష్ , కృష్ణయ్య గౌడ్, ఆంజనేయులు, అలివేల, శారదమ్మా, బేగం లతో , మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొంతమంది బీఆర్ఎస్ నాయకులు నాపై కావాలని కుట్ర పన్నుతున్నారు : కత్తెర కృష్ణయ్య యాదవ్

నవ తెలంగాణ- రాజాపూర్

కొంతమంది బీఆర్ఎస్ నాయకులు నాపై కావాలని కుట్ర పన్నుతున్నారని కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు.రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామంలో కలెక్టర్ గారి ఆదేశాలతో ఏడీ మరియు డీఐ గార్లతోపాటు రాజాపూర్ ఎమ్మార్వో, ఎస్సై మరియు మైన్స్ ఏడీ వీరందరి ఆధీనంలో సర్వే జరుగుతున్న సందర్భంలో దోండ్లపల్లి మరియు ఇప్పటూరు గ్రామాలకు చెందిన ప్రజలు దాదాపు 200 మంది ఈ సమయంలో పాల్గొన్నారు. వీరందరూ సమక్షంలో సర్వే జరిపిన అధికారులు స్మశానాలకు సంబంధి ఎలాంటి ఆనవాళ్లు లేవని, ఈ భూమి మీకు సంబంధించినది అని రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది.కానీ కొంతమంది దుండగులు దాదాపు 30 రోజుల తర్వాత ఇప్పటూరు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో వారికి సంబంధం లేకపోయినప్పటికీ కూడా మరియు పక్క మండలమైన నవాబుపేట మండలానికి చెందిన వ్యక్తులు వచ్చి ఇక్కడ నిరాదరణమైన ధర్నా చేస్తూ, నన్ను వ్యక్తిగతంగా దూషిస్తూ, నన్ను మానసిక వేదనకు గురి చేస్తున్నారు. ఈ విధంగా నన్ను నానా రకాలుగా హింసిస్తున్నారు.దీని వెనకాల గతంలో అసైన్డ్ భూములపై చేసిన 600 ఎకరాల భూమిని వెలికితీత కార్యక్రమంలో గుట్టురట్టు బయటపడకూడదని మరిపించుట కొరకు జరుగుతున్న కుట్ర.కావున వీరిపై రాజాపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంటు చేయడం జరిగింది. కావున దీనిపై తగు విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.



ఉద్యమకారుడికి దక్కిన గౌరవం

– తెలంగాణ విద్య వతుల వేదిక రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్



పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంకు తగిన గౌరవం దక్కిందని తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర కోశాధికారి, రంగారెడ్డి జిల్లా టీజేఏసి అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్ ప్రొఫెసర్ కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఉద్యమకారులకు ద్రోహం చేసిందని, అసలైన ఉద్యమకారులను అణగదొక్కి , తెలంగాణ ద్రోహులకు అందలమెక్కించిందని, తెలంగాణ సాధించిన తొమ్మిది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వడం శుభ పరిణామమని అన్నారు. ఈ పదవీకి సిఫారసు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినులకు బహుమతుల ప్రదానం



మదనాపురం : కొత్తకోట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ గురువారం బహుమతులను ప్రదానం చేశారు. గురు కుల పాఠశాలల్లో చదువుతున్న ఆయా తరగతుల బాలికలకు పలు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందిని ,బాలి కలను అభినందించారు.

ఆశాలతో వెట్టి చాకిరీ తగదు

– ప్రభుత్వ స్కీంలన్నీ అమలు చేయాలి
– సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
– ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ – వనపర్తి

ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరీ చేయించుకోవడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు హెచ్చరించారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) వనపర్తి జిల్లా విస్తృత సమావేశం ఆశా వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చమ్మ అధ్యక్షతన సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న ఆశా వర్కర్ల దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తారని తెలిపారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా స్కీంలన్నింటినీ ప్రైవేటీకరించాలని చేయని ప్రయత్నం లేదన్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడే స్కీంలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పై ఉందని, ఆశా స్కీమ్ కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు. కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ఆశ వర్కర్లు పనిచేశారని, వారికి కనీస వేతనాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని స్కీంలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆశా వర్కర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు భాగ్య, శ్యామల, శాంతమ్మ, పార్వతి, సుజాత, మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

– వామపక్ష ప్రజాసంఘాల డిమాండ్



ఆత్మకూరు : బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని మతోన్మాదులను గద్దె దింపాలని జనవరి 26న వనపర్తి జిల్లా కేంద్రంలో ట్రాక్టర్ బైక్ ర్యాలీలు ఉంటాయని, ఈ కార్యక్రమంలో కార్మికులు రైతులు , వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూర్ గెస్ట్ హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో ఇఫ్టు జిల్లా కార్యదర్శి ప్రసాద్ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి. ఏ రాబర్ట్ , ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోషె, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ఎన్. రమేష్ , వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ , సీఐటీయూ జిల్లా నాయకులు బుచ్చన్న, ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు సీ. రాజు, టాంకి ఆంజనే యులు, ప్రజా సంఘాల నాయకులు వెంకటన్న, చెన్నయ్య, భీమన్న ,బాలస్వామి పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులను ఆదుకోవాలి

– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్



మదనాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళలకు ఫ్రీ బస్ ద్వారా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్ట పోతున్నారని, ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కోరారు. గురువారం కొత్తకోట ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిక్సన్ మాట్లాడుతూ రవాణరంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్‌ను ప్రభుత్వం భరి ంచా లని వెల్లడించారు. 2019 చట్టంను తెలంగాణలో రాష్ట్రంలో సవరణ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా కింద ఐదు లక్షలు నష్టపరిహారం చెల్లించి, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షలు ఉచిత వైద్యం కార్మికులకు వర్తింపచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, కోశాధికారి అంజి, వెంకటేష్, వెంకటేష్, కురుమన్నబాబు, ఆశీర్వాదము, ఆనందు, శేఖర్ గౌడ్, రాము ,ఎండి ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ డీఐఈఓగా మద్దిలేటి

వనపర్తి రూరల్ : ఇంటర్మీడియట్ ఇన్‌చార్జ్ విద్యాధికారిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్‌లో పని చేస్తున్నటువంటి ప్రిన్సిపాల్ మద్దిలేటి కి పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆర్జీఓ సిబ్బంది ఆయనను సన్మానించారు. వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాన్ టీచింగ్ సిబ్బంది ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లు నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనను ఘనంగా సన్మానించారు.



ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



వనపర్తిలో..

నవ తెలంగాణ – వనపర్తి

సమాజంలో కులం, వర్గం, ప్రాంతం, జాతి బేధాలు లేకుండా భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిందని అన్నారు. అంతే బాధ్యతతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగపరచుకుని సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ.డీ.ఓ.సీ నుంచి వనపర్తి పట్టణంలోని ప్రధాన కుడళ్ల గుండా జాతీయ పతాకాలు చేతబూని బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కలెక్టర్ స్వయంగా బైక్ నడుపుతూ నాయకత్వం వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్, ఇందిరా పార్క్, రాజీవ్ చౌక్ మీదుగా సాగి.. తిరిగి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం కలెక్టరేట్‌లో ఎన్నికల స్వీప్ యాక్టివిటీ పై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురిచే యకుండా ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రలోభాలకు ఆశ పడకుండా నైతికతతో ఓటు వేసే విధంగా కృషి చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు మంచిగా పని చేశారని, ఒక్క కేసు నమోదు కాకుండా ఎన్నికలు జరగడం అభినందనీయమన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒకరి శ్రమ వల్లే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించగలిగామని అభినందించారు. ఎన్నికల్లో మీడియా పాత్ర సైతం చాలా ప్రశంసనీయమైనదని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో సైతం ఫేక్ వార్తల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా తప్పుడు వార్త వస్తె వెంటనే ఖండించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓటర్ అవగాహన ఫోరమ్ ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. 'నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ వోట్ ఫర్ షఉ్యర్' అనేది ఈసారి ఎన్నికల థీమ్ గా చదివి విని పించారు. అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్ మాట్లా డుతూ.. జనవరి 25న ఎన్నికల సంఘం ప్రారంభమైందని అందుకే ఈ రోజు ఓటరు దినోత్సవంగా జరుపుకుంటామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు జాతీయ ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానంగా 4అంశాల అమలుకు జాతీయ ఓటరు దినోత్సవం జనవరి, 25 2011 న మొదటిసారి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నిజాయితీగా ఓటు వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించుకోవడం జరుగు తుందన్నారు. అనంతరం 18 ఏళ్లు నిండిన కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి, సీనియర్ సిటిజన్లను సన్మానించారు. విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్, పాటలు , వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ అదనపు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులను ప్రదానం చేశారు.

పెబ్బేరు : జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెబ్బేరు పురపాలక కార్యాల యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అధ్యక్షతన ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, పట్టణ యువకులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధికారులు ర్యాలీనిర్వహించి బస్టాండ్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఎంపీడీవో కథలప్ప, ఎంపీ ఓ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ రఘు, ఆర్ఐ కురుమూర్తి, ఏపీఓ శేఖర్ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి , అధ్యాపక బృందం లక్ష్మీనారాయణ, రవి, ఆనందు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహి ంచి గాంధీచౌక్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ రాజు మాట్లాడుతూ.. స్వేచ్ఛ యుత వాతా వరణంలో ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ బంగారు శ్రీని వాసులు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ రవి కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, వివిధ కళాశాలల పాఠ శాలలో ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

మదనాపురం : ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని తహసీల్దార్ అబ్రహాం లింకన్ సూచించారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనాపురం మండల కేంద్రంలో ఆయా శాఖల అధికారులు గురుకుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రంథాలయ ఆవరణలో అవగాహన కల్పించారు. ఓటును వినియోగంపై యువత, ప్రజలకు వివరించాలన్నారు. బుల్లెట్ కంటే కూడా బ్యాలెట్ చాలా విలువైందని సూచించారు. అనంతరం అధికారుల సమక్షంలో 85 ఏండ్లు నిండిన ఓటర్లకు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి, గురుకులాల జిల్లా కన్వీనర్ జీఎస్ రవీందర్, ఎంపీడీఓ నాగేందర్, ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ రెడ్డి, ఆర్ఐ మాధవ్, ఆయా శాఖల అధికారులు, బీఎల్ఓలు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..



పెబ్బేరులో..



వీపనగండ్లలో..

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు



పెబ్బేరు : అనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం బృందం డాక్టర్ శ్వేత, డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పెబ్బేరు ఉమ్మడి మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో 8, 9,10, 11,12వ తరగతిలోని మొత్తం 1850 విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు 45 రోజులో పూర్తి చేయాలని డాక్టర్ శ్వేత సిబ్బందికి సూచి ంచారు. ప్రతిరోజు 100 మంది విద్యార్థులకు రక్త హీ నత పరీక్షలు చేసి, వారిలో రక్తం తక్కువ ఉన్నవారికి ఐరన్ బ్లూ టాబ్లెట్, విటమిన్ సీ టాబ్లెట్ పంపిణీ చేస్తామని అన్నారు. ముఖ్యంగా బాలికలు రక్తహీనత బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువ తీసుకో వాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. ఆర్‌బీఎస్‌కే డాక్టర్ స్వేతా, డాక్టర్.సునీల్, స్కూల్ ప్రిన్సిపాల్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఫార్మా సిస్ట్ అనూరాధ, ఏఎన్ఎంలు వెంకటమ్మ, ప్రశాంతి, ఆశా కార్యకర్త లు గోవిందమ్మ, ఇందిరమ్మ పాల్గొన్నారు.

29న సర్వసభ్య సమావేశం

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 29 సోమవారం ఉదయం11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావుఅధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, జెడ్పీటీసీ, తుంకుంట సింగిల్‌విండో చైర్మన్, రైతు బంధు మండల అధ్యక్షులు విధిగా హాజరు కావాలని కోరారు.

ఆర్థికసాయం

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని పిన్నించర్ల గ్రామానికి చెందిన కావలి సరోజ ప్రమాదవశాత్తు మంటలు అంటుకోని ప్రమాదానికి గురైంది .ఆమె ప్రస్తుతం వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శిక్షణ పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు బాధిత కుటుంబ సభ్యులకు రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఎంపీటీసీకి కృతజ్ఞతలే తెలిపారు.

బీహార్ మాజీ సీఎం శత జయంతి



వనపర్తి : వనపర్తి జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భారతరత్న అవార్డు గ్రహీత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి 100వ పుట్టినరోజు వేడుకలు వనపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్ , ప్రధాన కార్యదర్శి సదుర్ల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు పూడూరు మోహన్, గౌరవాధ్యక్షుడు సదుర్ల రామస్వామి, లేబర్ యూనియన్ అధ్యక్షులు సదుర్ల రమేష్ బాబు, సదుర్ల ఆనంద్, శ్రీనివాసులు, చింతకుంట ఆంజనేయులు, పానగల్ ఆంజనేయులు, సదుర్ల చిన్నయ్య, నారందాస్ రఘు, సదుర్ల ఆనంద్, అశ్విని, చంద్రకుమార్, మహలంక రఘు, అశ్విని పవన్, సోనాల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 26, 2024 | www.navatelangana.com

నవతెలంగాణ కథనానికి స్పందన

ఉప్పునుంతల : మండల పరిధిలో పిరాట్వాని పల్లి గ్రామీణ తపాల కార్యాలయం నిర్వహణ పట్ల 'కనిపించని పోస్ట్ బాక్స్.. కనిపించని పోస్ట్ ఆఫీస్ బోర్డు' అనే కథనాన్ని పది రోజుల క్రితం నవతెలంగాణ పత్రికలో ప్రచురించగా.. స్పందించిన జిల్లా యంత్రాంగం తపాలా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో బీఓసీ సందర్శించి ఆదేశించారు. అధికారుల ఆదేశాల



మేరకు సంబంధిత అధికారి బీపీఎం తపాలా పోస్ట్‌బాక్స్ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. తపాల కార్యాలయంపై నేమ్ బోర్డు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు, తపాల శాఖ వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణ పట్ల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తామని బీపీఎం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

టై బెల్టులు బ్యాడ్జీల పంపిణీ



వంగూరు : మండల పరిధిలోని వెలమలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఈఓ శంకర్ నాయక్ చేతుల మీదుగా 35మంది విద్యార్థులకు టై బెల్టు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. గ్రామ వాసి రొడ్డ బాలరాజు ముందుకు వచ్చి విద్యార్థులకు అందజేయటం చాలా సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారు. కావున విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ఇప్పటి వరకు జీవితం లో ఎదిగిన వారు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, ఉపాధ్యా యునీలు రాధిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

చీకట్లో ఇసుక మాఫియాకు బ్రేక్ లేవి..?

- ఆఫీసర్ల సహకారంతోనే అక్రమ రవాణా



ఉప్పునుంతల : మండలంలో ఇసుక మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. దుందుభి వాగు పరివాహక ప్రాంతామైనా పెద్దాపూర్, మొల్గర, సదగోడు గ్రామాలలో ఈ దందా జోరుగా నడుస్తుంది. ఇసుక డంపులు చేసి నిల్వలను రాత్రి వేళలో ట్రాక్టర్లలో టన్నులకొద్దీ అచ్చంపేట పట్టణానికి తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఇటు పోలీసులు, అటు రెవెన్యూ, మైనింగ్ అధికారులకు నెలనెలా మామూళ్లు ముట్టజెప్తూ వారి అండతో ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతుంది. అనుమతులు లేకపోయినా పగలు, రాత్రి తేడా లేకుండా రోజు వందలాది ట్రిప్పులు ఇసుకను తరలిస్తున్నారు. కేవలం ఈ ఇసుక మాఫియాను నమ్ముకొనే కొందరు ఆఫీసర్లు ఈ దంత నడిచే మండలాల్లో పోస్టింగ్ వేయించుకుంటున్నారంటే ఇసుక దందా ఏ స్థాయిలో కాసుల వర్షం కురిపిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక డైట్



బిజినేపల్లి : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పది, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక డైట్‌లో కళాశాల ప్రిన్సిపాల్ సుమతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు త్వరలో జరగనున్న బోర్డు పరీక్షలు అనే పద్యంలో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు స్పెషల్ మెనూ అందిస్తున్నామన్నారు. కళాశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు, విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

- సీఐ జెట్టి సోమ నరసయ్య



వెల్దండ : సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధి ముందుకు రావాలని వెల్దండ సీఐ జెట్టి సోమ నరసయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ అంజి నాయక్ రూ.25వేల నగదును సీఐకి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు కు సర్పంచ్ రూ.25వేల విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. మండలంలో జరుగుతున్న చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యువకులతో గ్రామాలలో రక్షణ దళాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

క్రీడలతో దేహదారుఢ్యం



ఉప్పునుంతల : 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో మూడు రోజులుగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పీఈటీ పర్వతాలు పర్యవేక్షణలో ఉపాధ్యాయుల సహకారంతో ఈ క్రీడా పోటీలు దిగ్విజయంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలు దేహదారు ఢ్యానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులలో నైతికత, సహకార భావం పెంపొందింపజేస్తాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలలో బహుమతి ప్రధానం చేస్తామని పీఈటి తెలిపారు.

ఉపన్యాస, పాటల పోటీలు..

వెల్దండ : రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా ఉన్నత, ప్రాథమిక, కేజీబీవీ, ఏకలవ్య, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు గురువారం ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జనవరి 26న బహుమతుల ప్రధానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులైన సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్ మాట్లడుతూ క్లబ్ అధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, క్రీడా కారదర్శి అమర్‌నాథ్ యాదవ్, క్లబ్ సభ్యులు జయపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకు తాత్కాలిక ఆధార్ కేంద్రాలు : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు



ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా జిల్లాలో తాత్కాలికంగా మూడు ఆధార్ కేంద్రాలను నేటి నుంచి అందుబాటు లోకి తెచ్చినట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ఒక ఆధార్ కేంద్రం వద్ద అధిక సంఖ్యలో ప్రజలు ఆధార్ అప్డేషన్ కేవైసీ కోసం వస్తున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని నాగర్‌కర్నూల్ ఎంపీడీవో కార్యాలయం, బిజినపల్లి తహసీల్దార్ కార్యాలయం, తాడూరు తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ నెల 31వ తేదీ వరకు తాత్కాలికంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. 31వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆయా ఆధార్ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

ఓటు వజ్రాయుధం : ఆర్డీఓ





నవతెలంగాణ-కందనూలు

ఓటు వజ్రాయుధం అని నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రాంరెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఇంటర్, డిగ్రీ కళాశాలలు విద్యార్థిని, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర మైదానం నుంచి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూడలి వైపు నుంచి శ్రీపురం చౌరస్తా మీదుగా పాత కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా పాత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘాన్ని స్థాపించారని తెలిపారు. మన దేశంలో 96కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని, 12 లక్షలకు పైగా పోలింగ్ బూతులు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించినపుడు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేస్తుందన్నారు. ఓటింగ్ ప్రక్రియలో యువతను పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధుల ఎంపిక ఓటు ద్వారానే ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయం వలన ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటును వేసే సౌకర్యం భారత ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అనంతరం ఆర్డీఓ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఆర్డీఓ రాంరెడ్డి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. బాలుర జూనియర్ కళాశాల వ్యాస రచన విజేత హెచ్ఈసీ కోర్సు కాశీగౌడ్‌కు, డిగ్రీ కళాశాలకు చెందిన పి.స్వాతి, సి.నరేష్‌లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, డీపీఓ కృష్ణ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

వెల్దండ : 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి ఉండాలని వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవరెడ్డి అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని కళాశాల విద్యార్థులచే ఓటరు ప్రాతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎం.విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీఓ శివప్రసాద్, తిరుపతయ్య, రమేష్, హుస్సేన్, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది మన జన్మ హక్కు అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని దేశ భవిష్యత్తును మార్చాలని పెద్దకొత్తపల్లి తహసీల్దార్ ఎండి.యూసుఫ్ అలీ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ నుంచి బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వి.రమేష్ నాయక్, గిర్దావర్స్ వెంకటేష్, శివకృష్ణ, జ్ఞానేశ్వర్, ప్రధానోపాధ్యాయులు మదిలేటి, ఉపాధ్యాయులు నందీశ్వర్, ఓ.మేరీ, రాఘవేందర్, వెంకటస్వామిగౌడ్, సరళాదేవి, ప్రమీల, స్వాతి, పంచాయతీ కార్యదర్శి నాగశేషు, వార్డు మెంబర్స్ ఎల్లయ్య, శీనివాస్‌రెడ్డి, సీఆర్‌పీ రమేష్‌రెడ్డి, తహసీల్దార్ ఆఫీస్, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.







బిజినేపల్లి : జనవరి 25 ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు సామాన్యుడి చేతిలో ఉన్న వజ్రాయుదమని తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తాలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ప్రజలతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాజుకుమార్, ఆర్ఐ బాలరాజు, సీనియర్ అసిస్టెంట్ భారతిబాయి, ఎంఈజ్ భాస్కర్ రెడ్డి, జీహెచ్ఎం రాములు నాయక్, సిబ్బంది కళ్యాణ్, భగవంత్, మణెమ్మ, మహేష్ ఉన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎంఆర్ఓ తబితారాణి ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంఘాలు రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య

నవతెలంగాణ-కందనూలు

రవాణా రంగ కార్మికులకు గీత, నేత కార్మికుల వలె నెలకి రూ.4,500 నిరుద్యోగ భృతి చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పరిపాలన అధికారి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ డ్రైవర్లకు నష్టం చేసే 'భారత న్యాయ సంహిత' చట్టంలోని సెక్షన్ 106(1)(2) ఎత్తివేయాలనీ ఈ శిక్షల ద్వారా ప్రమాదం జరిగిన సమయంలో రక్షణ కోసం స్పాట్లో డ్రైవర్ వెళ్లిపోతే అటువంటి ఘటనలకు 'హిట్ అండ్ రన్' 7లక్షల వరకు జరిమానా 10 సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే డ్రైవర్ల బతుకులు జైలు పాలువుతాయి. వెంటనే ఈ హిట్ అండ్ రన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేయడం ద్వారా రవాణా రంగ కార్మికుల యొక్క జీవన పరిస్థితి దుర్భరంగా తయారయ్యిందని వారన్నారు. ఈ నిర్ణయం వల్ల గతంలో గ్రామీణ ఆటోలో ప్రయాణించే వారి సంఖ్య పూర్తిగా పడిపోయింది. ఫలితంగా ఆటోడ్రైవర్ల కు పూట గడవడం కష్టంగా మారిందన్నారు. బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు గీత, నేత, బీడీ కార్మికులకు ఇస్తున్నట్లుగా తరహాలో రూ.4,500 జీవన భృతి ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న సహార యాప్ తెలంగాణలో అమలు చేయాలని ఫిట్నెస్ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం భరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ నాయకులు ఆనంద్, సుభాష్, శేఖర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితో దేశ భవిష్యత్తు నిర్మాణం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తెలకపల్లి

గ్రామాల అభివృద్ధి దేశ భవిష్యత్తుకు నిర్మాణ బాటలు వేస్తుందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్జిఎస్ఏ రూ.20లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పేద ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందని ప్రతి పేదవాడికి లబ్ధిచేకూరే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమన్నారు. అదేవిధంగా రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు కోసం రూ.20లక్షల ఎంపీ నిధులతో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుమిత్ర, ఎంపీపీ కొమ్ము మధు, వైస్ ఎంపీపీ విజయనిర్మల, సింగిల్ విండో చైర్మన్ డి.భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మామిడాల లావణ్య మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, డైరెక్టర్లు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరుని దర్శించుకున్న హైదరాబాద్ మేయర్



అచ్చంపేట : శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వ ర క్షేత్రాన్ని హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు, ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం శాలువాతో సన్మానించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉమామహేశ్వరం స్థల చరిత్ర గురించి వివరించారు.

మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్

నవతెలంగాణ-కందనూలు

కొల్లాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న అమ్మాయిని పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న నిరంజన్ ఈనెల 14న ఏమీ తెలియని అమ్మాయికి మాయమాటలు చెప్పి ప్రేమ పేరుతో వేధించి అమ్మాయిని అపహరించాడన్నారు. గురుకుల పాఠశాలలో నైట్ వాచ్‌మెన్‌గా ముగ్గురు పురుషులను పెట్టుకోవడం వలన అదే విధంగా ప్రిన్సిపాల్ తన సొంత పనులకు పాఠశాల పనులకు నిరంజన్‌కు ప్రతి పనిని అప్పజెప్పడం వల్ల స్కూల్లోనికి వచ్చి అమ్మాయిని ప్రేమ పేరుతో లొంగ తీసుకున్నాడన్నారు. అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన రాజకీయ అండదండతో అతనిపై చర్యలు తీసుకోకపోవడంతో ఇదంతా జరిగిందని వారు వాపోయారు. దీనికి కారణమైన పాఠశాల ప్రిన్సిపాల్ పై సహకరించిన వారిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, నాయకులు తరుణ్, సుల్తాన్, మధు, వంశీచందర్ తదితరులు పాల్గొన్నారు.



యాంటి డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



కందనూలు : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో పట్టణ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర డ్రగ్స్‌కి అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని, అందుకు శిక్షలు కఠినంగా ఉన్నాయన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల వారు ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు, అమ్ముతున్న వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. డ్రగ్స్ నిర్మూలించే విషయంలో ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువ త ముందుకు రావాలని కోరారు. అనంతరం కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేశారు. యాంటీ డ్రగ్ కమిటీ వేసి, దానికి సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు ఎస్సై మహేందర్, పోలీస్ శాఖకు కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబీ, ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారిని ఉమాదేవి, వనిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె

కందనూలు : జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆల్ ట్రేడ్ యూనియన్ మీటింగ్‌లో భాగంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును ఫిబ్రవరి 4న జరిగే మీటింగ్‌కు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్పొరేటు, మత తత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫ ల్యాలపై శాంతి సీటు ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయి న్ చేయాలని, ఫిబ్రవరి 16న దేశభక్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను నిర్వహించాలని జెయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖి ల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత స్థాయిలో నిర్ణ యించాయి. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక వర్గాలకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులను ఔట్‌సోర్సింగ్ కార్మికులను, మధ్యాహ్న భోజన కార్మికులను, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీవోఏల జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసు లు, హమాలి సంఘం నాయకులు దేశముని అంజి, సెంట్రింగ్ యూనియన్ జిల్లా నాయకులు వాడాల బాలపీరు, పర్వతాలు, మల్లయ్య పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు

- మార్కెట్ యార్డులో తూకాలలో మోసాలు
- రైతు సంఘం నాయకుల ఆరోపణ

నవతెలంగాణ-అచ్చంపేట

వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వేరుశనగ పంట తూకా లలో మోసం చేస్తూ వ్యాపారులు రైతులను దగా చేస్తున్నారని రైతు సంఘం మండల నాయకులు హెమ్లు నాయక్ ఆరోపిం చారు. 31కిలో తూకం చేయవలసి ఉండగా ప్రతి బస్తాలలో 400, 500 గ్రాములు అధికంగా తూకం చేసుకుంటున్నార న్నారు. వివిధ గ్రామాల నుంచి రైతులు వేరుశనగ పంటను విక్రయించడానికి మార్కెట్ యార్డ్‌కు వస్తున్నారు. కొనుగోలు చేస్తున్న వ్యాపారులు సిండికే ట్‌గా మారి ఇతరులను కొనుగోలు చేయనీయడం లేదని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఒక క్వింటాల్‌కు రూ.8,700 ధర ఉన్నది. వ్యాపారులు కుమ్మక్కై ప్రస్తు తం రూ.7,200కు కొనుగో లు చేస్తున్నారని ఆరోపించారు. ట్రూ కాలర్ మోసం చేస్తున్నారని మార్కెట్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి నట్లు హెమ్లా నాయక్ తెలిపారు. రైతులు నష్టపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సదస్సుకు తరలిన కాంగ్రెస్ నాయకులు

వెల్దండ : హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ నిర్వహించిన కాంగ్రెస్ బూత్‌స్థాయి సమన్వయకర్తల సమావేశానికి మండలంలోని సమన్వయ కర్తలు గురువారం తరలివెళ్లారు. కాంగ్రెస్ నాయకుల వాహన శ్రేణిని మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పత్యానాయక్, యువజన నాయకులు తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, పట్టణ అధ్యక్షులు ఎర్ర శ్రీను, మండల ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్, శంకర్ నాయక్, బూత్‌స్థాయి సమన్వయ కర్తలు కొమ్ము అంజయ్య, జగన్, చంద్రశేఖర్, నాగార్జున గౌడ్, ప్రశాంత్, జగన్, పర్వతాలు ముదిరాజ్, రమకాంత్‌రెడ్డి, రమేష్‌గౌడ్, రాజునాయక్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నారాయణపేటటౌన్ : బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణికారెడ్డికి వినతిపత్రం అంద జేశారు. గురువారం దామరగిద్ద మండ లంలోని దేశాయిపల్లిలో వినతిపత్రం సమర్పి ంచా రు. దేశా యిపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభో త్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేని సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సమస్యలపై వినతిపత్రం అందించారు. గ్రామంలో బీటీ రోడ్డు మంజూరు చేయాలని , పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకున్నదని, అదే స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని, గ్రామంలో మహిళలకు డ్వాక్రా భవనం మంజూరు చేయాలని , వీరభద్ర గుడి గట్టుకు రోడ్డు సౌకర్యం కల్పించి నీటి వసతి కల్పించాలని తదితర సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అంజిలయ్య గౌడ్, లాలప్ప,శ్రీనివాస్ రెడ్డి,హనుమంతు, అంజప్ప,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున ద్వితీయ బహుమతి (వెండి పతకం) సాధించిన మక్తల్ ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహానికి చెందిన విద్యార్థిని శివమ్మను గురువారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో శివమ్మను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. మునుముందు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా క్రీడాకారిణికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారిణి కన్యాకుమారి, వసతి గృహ సంక్షేమ అధికారిణి అనిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



జోగులాంబగద్వాల : జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించి మరింత అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. గురువారం గద్వాల్ జిల్లా పరిషత్ సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని ,వాటిని ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ఇదే తరహాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, విద్యుత్తు, మిషన్ భగీరథ త్రాగునీరు తదితర శాఖల ద్వారా జిల్లాలో చే పట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావేశంలో వివరించారు. రాజోలి, ఉండవల్లి మండలాల్లో ఉన్న కరెంటు సమస్యలను పరిష్కరించాలని , కరెంటు కోతలు లేకుండా మిషన్ భగీరథ ద్వారా రెగ్యులర్ గా నీళ్ల అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రాజెక్టులలో నీళ్ల లేకపోవడం వల్ల యాసంగిలో పంట పొలాలకు నీళ్ల ఇవ్వలేని పరిస్థితి ఉందని అన్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజె క్టులో ఐదు టీ ఎం సి ల నీళ్ల ఉన్నాయని ,తాగునీటి కోసమే రెండు టీఎంసీలకు పైగా నీటిని వాడుకోవలసి ఉంటుందని పిజెపిఎస్‌ఈ శ్రీనివాసరావు వివరించారు. ఇప్పటివరకు పదివేల క్వింటాలకు పైగా పత్తిని కొనుగోలు చేయడం జరిగిందని మార్కెటింగ్ అధికారి పుష్ప తెలిపారు. అక్రమ మైనింగ్ జరగడం వల్ల జిల్లాకు రావలసిన సంపదను కోల్పోవాల్సి వస్తుందని, అదేవిధంగా మినరల్ ఫండ్ కూడా తగ్గుతుందని మైనింగ్ ఏడి తెలిపారు. ఈద్గా పనులపై రిపోర్ట్ ఇవ్వాలని పంచాయతీరాజ్ ఎస్సీని జడ్పీ చైర్పర్సన్ ఆదేశించారు. జిల్లాలో, గ్రామాల్లో, మండలాల్లో మంచి సేవలు అందించాలని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కాంతమ్మ , ఆయా మండల జెడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా.. తనిఖీలు



నారాయణపేటటౌన్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందం, పోలిసు జాగిలాలతో గురువారం జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, జనసామర్థ్యం గల ప్రదేశాలు, ప్రధాన చౌరస్తాలో, బస్టాండ్, ఆర్డీఓ కార్యాలయం, కోర్టు అవరణలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గంధోత్సవం



ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి గ్రామంలో మహబూ బ్ హుస్సేని గంధోత్స వాన్ని గురువారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ద ట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్న సురయ్య గౌడ్ , కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి , ఆంజనేయులు గౌడ్ ,ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రకాంత్ గౌడ్ , శివరామరెడ్డి , పులి మామిడి మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

బ్లాక్ పంచాయతీ..
అభివృద్ధి ప్రణాళికపై అవగాహన

ఊట్కూర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్‌కుమార్ బ్లాక్ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కల్పించారు. అనంతరం సమావేశంలో రెండు అంశాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, వెలుగు ఏపీఎం నిర్మల, ఏవో గణేష్ రెడ్డి , ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత , వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సువర్ణ ప్రాసన పంపిణీ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో గోవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత సువర్ణ ప్రాసన పంపిణీ చేశారు. పుట్టిన బిడ్డ నుంచి 15 సంవత్సరాల పిల్లలకు పుష్యమి నక్షత్రం రోజున సువర్ణ ప్రాసన పంపిణీ చేయడం జరుగుతుందని, దాదాపు 100 మందికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని యోగా గురువు సురేష్ తెలిపారు. సువర్ణ ప్రాసన ఆరోగ్య లాభాలను విద్యార్థి, విద్యార్థినులకు వివరించారు. వ్యాధి నిరోధక శక్తి పెంచడం, జీర్ణశక్తి మెరుగుపరచడం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రతతో పాటు ఆస్తమా, అలర్జీ, వంశ పారంపర్యంగా వచ్చే వ్యాధులు హైపర్ టెన్షన్, బుద్ధి మందగించడం వంటివి రాకుండాఉంటాయని తెలిపారు. 12 నెలల కోర్స్ ఉంటుందని, ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజు ఈ సిటిజెన్ క్లబ్‌లో పతాంజలి యోగా ఆధ్వర్యంలో ఉచితంగా అంద జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగి ంచుకో వాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రఘువీర్ యాదవ్, గోవనం ప్రాజెక్టు డైరెక్టర్ కొత్తకోట వెంకటేష్ యాదవ్, రాజుల కోటి, విశ్వనాథ్, పతంజలి యోగా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోండి : కలెక్టర్



జోగుళాంబ గద్వాల : ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైనది, ఎంతో విలువైనది అని , ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు వయస్సు పూర్తయిన యువతీ,యువకులు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ బీఎం. సంతోష్ అన్నారు. గురువారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణావేణి చౌరస్తా నుంచి పాతబస్టాండ్ రాజీవ్ చౌక్ వరకు 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీని కలెక్టర్ అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కులం , మతం ,వర్గం , భాష , ఎటువంటి ఒత్తిడీలకు లోను కాకుండగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటరుగా తమ బాధ్యత నిర్వహించుటకు ఓటరు గుర్తింపు కార్డు పొందాలని, ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠ పరచాలన్నారు. ఓటరు హెల్ప్ లైన్ డౌన్ లోడ్ చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఓటును నియోగించుకోవాలన్నారు. అనతరం ఐడీఓసీ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఓటింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ప్రజలు 100 శాతం ఓటింగ్‌లో పాల్గొనేలా అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. అందుకు ఏటా ఓటర్ దినోత్సవంను జరుపు కుంటున్నామని పేర్కొన్నారు. ఓటర్ దినో త్సవం సందర్భంగా అధికారులు , కల్లెక్టరేట్ సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా అద నపు కలె క్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్ డీ ఓ చంద్ర కళ , స్పోర్ట్స్ అధికారి బీఎస్ ఆనంద్, డీపీఆర్‌ఓ చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్ నరషింహ, హృదయరాజు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు ,సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



నారాయణపేటటౌన్‌లో..

నారాయణపేటటౌన్ : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.కళాజాత బృందం డప్పు వాయిద్యాలతో, పాఠశాల, కళాశాలల విద్యార్థుల నినాదాలతో కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ నుంచి నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ కలెక్టర్ బంగ్లా, ఆర్డీఓ కార్యాలయం, పాత బసాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు చేరుకుంది. అనంతరం చౌరస్తాలో వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామచంద్రనాయక్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పడినందున ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆర్డీవో అందరితో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శైలజ, డిప్యూటీ సీఈవో జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిపిఓ మురళి, డీపీ.ఆర్.ఓ. రషీద్ వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రాముఖ్యతపై విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్ రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులను సన్మానించారు. అలాగే ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహువతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్ర మాల్లో స్థానిక తహసీల్దార్ శివశ్రీనివాస్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఎస్సై గోకరి, ఎంఈఓ వెంక టయ్య , సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బ ంది, అధికారులు ,ఉపాధ్యాయుల బృందం అంగ న్వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని ఆరగిద్ద గ్రామంలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జహీర్బేగ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమూనా పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎలక్షన్ అధికారులుగా, ఓటర్లుగా, పంచాయతీ అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం ,ఉపాధ్యాయులు శ్రీరామ్, విక్రమ్ సింహాచారి,నాగమణి,శివ శంకర్, ఉమేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం రమేష్ లింగం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును నిజాయితీతో నిస్వార్థంగా వినియోగించుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజలకు విద్యార్థులు ప్రజాస్వామ్యానికి ప్రచారకర్తలుగా ఉంటూ ఓటు విలువ తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మల్లకల్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు విలువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్, నరసింహులు,అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, దేవసేనారెడ్డి, శ్రీనాథ్, జయ రాములు, రవి ప్రకాష్ శెట్టి, ఇఫ్తికర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



గట్టులో..



మల్దకల్‌లో..

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : స్పెషల్ పార్టీ ఏఆర్, సివిల్, హోంగార్డ్, ఎన్‌సీసీ విద్యార్థులు, సిబ్బందితో నిర్వహించే పరేడ్‌ను ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. 26 జనవరి, గణతంత్ర దినోత్సవానికి జిల్లా పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సిద్ధమవుతోంది. భారతదేశానికి రాజ్యాంగం అమలు సందర్భంగా నిర్వహించుకునే అతిపెద్ద పండుగ గణతంత్ర దినోత్సవం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. 2024 సంవత్సరం నారాయణపేట జిల్లాలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఐదు ప్లాటూన్‌లతో రిజర్వ్ ఇన్స్‌స్పెక్టర్ శేఖర్‌బాబు సారథ్యంలో అద్భుతంగా స్పెషల్ పార్టీ, ఏఆర్ సిబ్బంది, హోంగార్డ్స్, ఎన్‌సీసీ విద్యార్థులతో పరేడ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. సా యుధ పోలీసు కవాతును స్వయంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. హెడ్ క్వార్టర్స్ ముఖ ద్వారం నుంచి మైదానం వరకు ఇరువైపులా రంగురంగుల జెండాలతో ముస్తాబు చేయాలని, పరేడ్ మైదానంను సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్ఐ శేఖర్ బాబు,ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యానికి కళలు దోహదపడతాయి

- మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య
- పీఎన్ఎం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు



అలంపూర్ : సమాజ చైతన్యానికి సాహిత్యం కళలు దోహదపడతాయని వక్తలు అన్నారు. గురువారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంమ్ భాస్కర్, ఎం.ఈ.ఓ అశోక్ కుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం స్ఫూర్తిని చిన్న తనం నుండే విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. కళల ద్వారానే సామాజిక చైతన్యం కలుగు తుందన్నారు. కుల ,మతాలకతీతంగా సమాజంలో అందరూ సమానంగా జీవించాలని సూచించారు. దేశభక్తిపై విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయని కొనియాడారు. 11 పాఠశాలల నుంచి 132 మంది విద్యార్థులు 28 కళారూపాలను ప్రదర్శించారు. మద్యపాన నిషేధం పైన హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, ఉపాధ్యాయురాలు భారతి, సుశీలమ్మ పాటలను ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం, మెడల్స్, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ, వెంకట్ రంగయ్య, జి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్, కార్యదర్శి ఆశన్న, రిటైర్డ్ తెలుగు పండితులు వెంకట్రామయ్య శెట్టి, ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు సుశీలమ్మ, సుగుణమ్మ దీప, సంతోషిని, రూప, ధనలక్ష్మి, రాణి, సుజ్ఞానం, బైరోజు రాజశేఖర్, బలగం నాగరాజు, వెంకట నాయుడు,రాములమ్మ, బాలస్వామి పాల్గొన్నారు.



మారెమ్మ అవ్వ జాతరోత్సవాల్లో.. ఎమ్మెల్యే

ధరూర్/ గట్టు : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని యర్సన్‌దొడ్డి గ్రామంలో మారెమ్మ అవ్వ జాతర సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సర్పంచ్ , నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం చేతి రాళ్ల పోటీలను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టిన ప్రారంభించారు. ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. కర్ణాటక రాష్ట్రంలో రాయచూరు జిల్లా మాస్‌దొడ్డి గ్రామంలో మారెమ్మ దేవర సందర్భంగా ఎమ్మెల్యే అభిమాని శివ ఆహ్వానం మేరకు గద్వాల ఎమ్మెల్యే గ్రామ దేవతను దర్శించుకుని వారి ఇంటిలో ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ గ్రామాలలో గ్రామ దేవతలను పూజించడం జరుగుతుందన్నారు. గ్రామంలో దేవరలు, జాతర , పండగలను ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా కలిసిమెలిసి సోదర భావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సర్పంచ్లు గోపాల్ యాదవ, తిక్కన , మండల అధ్యక్షుడు ఉరుకుందు, సర్పంచులు సంఘం ధరూర్ మండలం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపి రెడ్డి చంద్రశేఖర్, భగవంతుడు ఉప్పల రంజిత్, ఖాజా, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కులందజేత



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రైతు పార్వతమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులైన భర్త నారాయణ గౌడ్‌కు గత ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతుబీమా ద్వారా నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి , కేసీఆర్‌కి, ఎమ్మెల్యేకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. అలాగే మండలంలోని బల్గేర గ్రామానికి చెందిన మాదిగ రాజప్ప, రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే దుబ్బారామయ్యగాళ్ళ చిన్న తిమ్మప్ప ఆక్సిడెంట్ లో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు నర్సమ్మ, గోవిందు, మారెమ్మ కు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయంను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో గట్టు జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు చేతుల మీదుగా రైతు బీమా కింద ఒక్కోక్కరికీ రూ. 5లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, సింగిల్ విండో డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, విజయ్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

ఊట్కూర్ : హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ సమావేశానికి ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొక్కు శంకర్ , కాంగ్రెస్ పార్టీ ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు లింగం , కాంగ్రెస్ మండల నాయకులు రవికుమార్, జలాల్ , అర్పత్ , అజీమ్ తదితరులు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

ఊట్కూర్ : ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన మండలంలోని బిజ్వర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బిజ్వార్ గ్రామానికి చెందిన సిర్ల హనుమంతు ఇంటిముందు గుడిసెలో ప్రమాద వశాత్తు మంటలు చెలరేగాయి. గుడిసెలో ఉన్న వంట సామాగ్రితో పాటు సైకిల్ మోటార్ కాలిపోయాయి. చుట్టుపక్కల వారు గుర్తించి మంటలను అదుపుచేశారు. గుడిసె కాలిపోవడంతో దాదాపు రూ.2 లక్షల నష్టం వాలినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. బాధితకుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

విద్యా ప్రోత్సహకం

నారాయణపేటటౌన్ : తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా నారాయణపేట జిల్లాలోని దుఖాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు విద్యా ప్రోత్సాహకం అందజేయనున్నట్లు నారాయణపేట జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణం, వాణిజ్య సంస్థలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు రు.1000 నుంచి 2,000 వేల వరకు స్కాలర్షిప్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 2023-24 విద్యాసంవత్సరం వృత్తి విద్యా కోర్సులు చేస్తున్నవారు నారాయణపేట లేబర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 15-2-2024 తేదీ లోపల లేబర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్మికుల పిల్లలు 10వ తర గతి ఐటీఐ, ఇంటర్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర వృత్తివిద్య కోర్సులు చదువుతున్న పిల్లలకు స్కాలర్ షిప్ మెరిట్ ప్రకారం అందజే యనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని దుకాణము ,వాణిజ్య సంస్థలలో పనిచేస్తున్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గువ్వల బాలరాజుకు నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవ తెలంగాణ- వెల్దండ

బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్ల కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ సహకారంతో పార్టీకి, జిల్లాకు ఎంతో సేవ చేశాడన్నారు. గువ్వల బాలరాజ్ టికెట్ ఇస్తే విజయం సాధిస్తాడని, అదేవిధంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగిందనీ అన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

నవ తెలంగాణ- వనపర్తి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఏర్పాట్లు పరిశీలించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. 75వ గణతంత్ర వేడుకలు అద్భుతంగా ఉండాలని సూచించారు. వేడుకకు అవసరమైన వేదిక, స్టాల్, ప్రజలు కూర్చోడానికి పండాల్స్, పోలీస్ పరేడ్ నిర్వహణ వంటి ఏర్పాట్లను పరిశీలించారు.



విత్తనం నుంచి అమ్మే వరకు అంతా ఐటీసీదే

- రైతుల ఇబ్బందులు ఎదుర్కొనకుండా బాధ్యత కంపెనీ.
- నష్టాల నుంచి గట్టెక్కించే పంట పొగాకు...

నవ తెలంగాణ- ఉండవల్లి

జోగులాంబ గద్వాల జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలోని రైతులు కూడా కంపెనీ నుంచి అనుమతి ఉత్తర్వులు పొంది పొగాకు పంటలు సాగు చేస్తున్నారు. నేడు ఐటిసి కంపెనీ కింటాలు 15 వేల వరకు ధర తో రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఉండవెల్లి మండలంలో ఏర్పాటు చేసిన కంపెనీ రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు సౌకర్యాలు తో పాటు ఇన్ ఫుడ్ సబ్సిడీ ను అందిస్తూ రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఏరియా డెవలప్మెంట్ అధికారి హరి సర్వోత్తమ రెడ్డి తెలిపారు. మా కంపెనీ నుంచి చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని వారు రైతులకు భరోసా ఇచ్చారు. రైతులందరూ ఆందోళన చెందకుండా పొగాకు పంటను సాగు చేయాలని వారు పిలుపునిచ్చారు. రైతులకు పంట అమ్మిన అనంతరం వారంలోపు వారి ఖాతాలో సొమ్ము జమవుతుందని వారు తెలిపారు. దిగులు చెందాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు. రెండు రాష్ట్రాల ప్రాంతాల్లోని రైతులు అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకొని మంచి దిగుబడి సాధించేందుకు కంపెనీ నుంచి అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వాడు తెలిపారు. టెక్నికల్ గార్డెన్స్ ద్వారా రైతులకు సలహాలు ఇస్తామని. పొగాకు పంటలు నష్టాలనుంచి గట్టెక్కించినందుకు కంపెనీ నుంచి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.



ఇండియా టొబాకో కంపెనీ సమస్త విత్తనం నుంచి అమ్మే వరకు పూర్తి బాధ్యతలు తీసుకొని రైతుకు చేదుడు వాదోడుగా ఉంటూ అన్ని మెలకువలు తెలుపుతూ నాణ్యతమైన పంట మంచి దిగుబడి వచ్చేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు కంపెనీ అందిస్తున్నదని లక్ష్యంతో రైతులు పొగాకు పంటను సాగు చేస్తున్నారు.

ఈసారి 20 ఎకరాలు సాగు చేసినట్లు



గత సంవత్సరంలో పొగాకు మూడు ఎకరాల సాగు చేసినట్లు ఈసారి 20 ఎకరాలు సాగు చేసినట్లు తెలిపారు. ఖర్చులు మొత్తం బోను ఎకరానికి 80 వేలు ఆదాయం వస్తుందని వారు తెలిపారు. ఐటిసి కంపెనీ సహకారం వలన ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది.

రైతుబిచ్చాలు,
అలంపూర్ మండలం కాశిపురం

ఆర్థిక లాభాలు మెరుగుపడతాయని..



ఐటీసీ కంపెనీ ద్వారా పొగాకు సులువుగా అమ్ముకోవచ్చని.ఆర్థిక లాభాలు మెరుగు పడతా యయి. ఈ సంవత్సరం ఆరెకరాలు సాగు చేసినట్లు వారి తెలిపారు. ప్రతి రైతులు దిన్ని సద్వినియోగం చేసుకోవాలి .

హరిసర్వత్తమరెడ్డి
ఐటీసీ కంపెనీ అభివృద్ధి అధికారి

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తీసుకోవాలి



నవ తెలంగాణ- ఉండవెల్లి

మనపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధాప్యంలో ఉన్న వాళ్లకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు డాక్టర్ రాజ్య బేగం పేర్కొన్నారు. గురువారం మండలంలోని సుగరు బీపీలపై ప్రత్యేక పరీక్షలు చేపట్టి. జాగ్రత్తలు సలహాలు తీసుకోవాలని సూచించినట్లు వారు తెలిపారు. ఆరోగ్య విషయాలు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తీసుకోవాలని 80 సంవత్సరాల పైన ఉన్న వాళ్ళందరికీ ప్రత్యేక చికిత్సలు ద్వారా వైద్య సేవలు అందించినట్లు వారు తెలిపారు. ఫిబ్రవరి 9న నులిపురుగుల దినోత్సవం జయప్రదం చేయాలి.సంవత్సరము నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ జాతీయ ములుగు పురుగుల దినోత్సవం సందర్భంగా ఎన్ డి డి టాబ్లెట్ ను వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రజియా బేగం తెలిపారు. కార్యక్రమాన్ని అంతట ఉంటుందని తప్పకుండా ఈ టాబ్లెట్ వేయించాలని వారు కోరారు.గ్రామాల్లో ఉండే గర్భవతులపై ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు డాక్టర్ రాజయ్య బేగం సూచించారు. నెల క్రమం తప్పకుండా సిగ్గిస్తాలు సలహాలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోనే కాన్పులయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సత్యనారాయణ చంద్రన్న రాధా కార్యకర్తలు ఏఎన్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లికి చెందిన జక్కా సత్యనారాయణ (50) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ తిమ్మాజిపేట మండలంలోని గుమ్మకొండ గ్రామానికి తన కూతురు ఇంటికి బుధవారం వెళ్ళాడు గురువారం తన స్వగ్రామం కొత్తపల్లికి వెళుతుండగా మార్గ మధ్యం లో తిమ్మాజిపేట సమీపంలోని కల్వర్టు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ఆసుపత్రికి తరలించామని మృతుడి కుమారుడు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగ మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

ఎమ్మెల్సీగా కోదండరాం ఎంపిక పట్ల సంబరాలు..



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ జన సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరాం ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించడంతో గురువారం ఊరుకొండ స్టేజి దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు కలిసి హర్షం చేశారు. బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జ్ అలకుంట వెంకటేష్, జన సమితి మండల అధ్యక్షులు అలకుంట శంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంతం విజయ్, మేకల యాదయ్య, ఎండీ రఫీక్, మేకల శివకుమార్, దయాకర్, శివరాజ్, గోపాల్, శంకర్, అంజి, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ రచయితల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఐ ఆఫీసు నందు అభ్యుదయ రచయితల సంఘం క్యాలెండర్ ను యం.బాలనర్సింహ సీపీఐ.జిల్లా కార్యదర్శి హెచ్ ఆనందుజీ సీపీఐ.రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యం.బాలనర్సింహ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అభ్యుదయ రచయితల సంఘం వారి పాత్ర చాలా ఉందని తెలిపారు. సమాజంలో పేరుకపోయిన ఫాసిజంను,అవినీతిని , కులతత్వాన్ని ,మతతత్వాన్ని , మూఢనమ్మకాలను ,మీ రచనలతో నిర్మూలించాలని సూచించారు.ఆర్థిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణానికి మీ రచనలు ప్రధాన భూమిక పోషించాలని కోరారు. సీపీఐ.రాష్ట్ర నాయకులు ఆనంద్ జీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ,ప్రవేటు వ్యక్తులకు ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేయడానికి వ్యతిరేకంగా, బడాపెట్టుబడిదారులకు కోట్లకుకోట్లు ప్రభుత్వ ధనాన్ని ఋణ మాపి పేరిట ఇవ్వడాన్ని వ్యతిరేకంగా ,ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా రచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో అరసం జిల్లా అధ్యక్షుడు కల్వకోల్ మద్దిలేటి ,కార్యదర్శి బొడ్డుపల్లి సాయి శంకరాచారి ,అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ జిల్లా అధ్యక్షుడు తలారి మద్దిలేటి,యస్.టి.యు. రాష్ట్ర నాయకులు యస్.ఈశ్వర్, కలమంద చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా...

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంట...
- మా పార్టీ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదు..
- మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ - కందనూలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తిమ్మాజిపేట్, తాడూర్ మండలాల సంబంధించిన పార్టీ నాయకులతో,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి బి.ఆర్.ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్ ,,పార్టీ నాయకులు నాగం శశిధర్ ,హాజరైనారు...ఈ సంద్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే కథానాయకులు కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉంది కేసీఆర్ పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంది.. ఈ పరిస్థితిని పార్లమెంటు ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేక కారణాలు ఉన్నాయి.పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారుసోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని మనం గట్టిగా తిప్పికొట్టలేకపోయాం. అవతలి వాళ్ల అభూత కల్పనలు, అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారు.మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించుకోండి.అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు కూడా కలగన లేదు. ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా...కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంట...మా పార్టీ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదు..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా వారిపై వొత్తిడి తేవాలి..ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

షుటింగ్ బాల్ పోటీల్లో శివమ్మ ప్రతిభ



నవతెలంగాణ- ధన్వాడ

జాతీయ స్థాయి షుటింగ్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున ద్వితీయ బహుమతి(వెండి పతకం) సాధించారు. మక్తల్ ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహానికి చెందిన విద్యార్థిని శివమ్మను గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్లో గల కలెక్టర్ ఛాంబర్ లో శివమ్మ ను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించి సన్మానించారు. భవిష్యత్తు లో మరిన్ని బహుమతులు సాధించాలని సూచించారు. ముందు ముందు జరిగే షుటింగ్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా క్రీడా కారిణి శివమ్మ కు కలెక్టర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారిని కన్యా కుమారి, వసతి గృహ సంక్షేమ అధికారిని అనిత పాల్గొన్నారు

కళాకారులకు ఐడెంటి కార్డు, హెల్త్ కార్డు ప్రకటించాలి



నవతెలంగాణ- కందనూలు

భారత ప్రజానాట్యమండలి పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి కళాకారుల గొల్ల సుద్దులు వేశాధారణతోఆర్డిఓ ఆఫీస్ వరకు ప్రదర్శనలు చేసుకుంటూ జనన చైతన్య పరుస్తూ ఆర్డిఓకి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అందరు కళాకారులను గుర్తించాన్నారు. వృద్ధ కళాకారులకు పింఛన్ ఇవ్వాలి అదే విధంగా కళాకారులకు ఇంటి నిర్మాణం కోసం రెండు వందల. గజాల స్థలము కేటాయించాన్నారు. జిల్లా కేంద్రంలో వారికి ఇల్లు నిర్మాణం కోసం కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలి అదేవిధంగా కళాకారులకు ఐడెంటి కార్డు హెల్త్ కార్డు చే ప్రకటించాలి అదేవిధంగా కళాకారులకు ఆర్టీసీలో బస్సు ఉచిత ప్రయాణమునకు పాసులు కేటాయించాలి అని. మీ ద్వారా ప్రభుత్వానికి మనవి విన్నవించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పెబ్బేటి విజయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు తుపాకుల వెంకటేశు సహాయ కార్యదర్శి బి శ్రీనివాసులు గౌరవ అధ్యక్షులు తన్నీరు నరసింహ మాజీ కార్యదర్శి మల్లయ్య గోపాల్ నరసింహ లక్ష్మయ్య గాలి అన్న పర్వతాలు యాదగిరి మధు ఉష అన్న ఆనందు కావలి నాగన్న సైదులు శివశంకర్ కొత్త రామస్వామి రాయపాకుల రవి మహిళా కళాకారుని రాములమ్మ తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



నవతెలంగాణ - తెలకపల్లి

ఓటు వజ్రాయుధం లాంటిదని ఉప తహసీల్దార్ లక్ష్మణ్ బిఎల్ ఓ చంద్రకళలు అన్నారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు పై వయోజన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వయోజనులు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని మంచి నాయకులను మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వయోజన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి మండల పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ లక్ష్మణ్ నాయక్ తో పాటు ఉపాధ్యాయులు వేదవతి వెంకటాచారి బిఎల్వోలు డి చంద్రకళ,టి రాధ, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరుకొండ : జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ చెన్న కిష్టన్న, అధ్యక్షతన రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల ఓటర్ల సమక్షంలో ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల ఓటర్లు, విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, నవభారతి అసోసియేషన్ చైర్మన్ మ్యాకల శ్రీనివాసులు, ఆర్ ఐ లు రాఘవేందర్, సతీష్ చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికపై సమావేశం





నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి ఎజెంట్ల సమావేశంలో కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బ్లాక్ అధ్యక్షులు వివిధ మండలాల అధ్యక్షులు,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరై రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివరించారు.

ఉప్పునుంతల : రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ ల సమావేశానికి తరలి వెళ్ళినా ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే బూత్ లెవెల్ ఏజెంట్ సమావేశానికి గురువారం తరలి వెళ్లారు. నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో మండలం నుండి 34 మంది బూత్ లెవల్ ఏజెంట్స్ లు శిక్షణ శిబిరానికి వెళ్లిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెల్టూరి, రేణయ్య, ప్రధానకార్యదర్శి రాత్లావత్ కృష్ణ, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ మరియు అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బరిలో పాలమూరు మోడీ

- ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్.

నవతెలంగాణ - ఊరుకొండ



బీసీల ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల నాయకుడు అనేక సంవత్సరాల నుండి ఉద్యమాల బరిలో పార్టీని ముందుకు నడిపిస్తూ పాలమూరు మోడిగా ప్రజాధరణ పొందుతున్న బండారి శాంతి కుమార్ కు పాలమూరు ఎంపీగా బరిలో నిలిచేందుకు భారతీయ జనతా పార్టీ టికెట్ ఇస్తుందని ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి సర్పంచ్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ తోపాటు పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయన అనుచరులు, ఉద్యమకారులు, క్రీడాకారులు, యువకులు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. గురువారం వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ.. శాంతి కుమార్ కు పాలమూరు మోడిగా పేరు పెట్టి పార్టీలకతీతంగా అనేకమంది ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున పార్లమెంటు నియోజకవర్గంలో ప్రచారం జోరుగా చేస్తున్నారని.. ఈసారి కచ్చితంగా భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరులో ఒకపక్క పార్టీని నడిపిస్తూ ఎవరికీ ఏ కష్టం వచ్చినా.. ఏ నష్టం వచ్చినా అందుబాటులో ఉండి వాళ్ళ అవసరాలు తీరుస్తున్న గొప్ప నాయకుడు పాలమూరు మోడీ బండారి శాంతి కుమార్ అని అనుచర వర్గం ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారని నిరంజన్ గౌడ్ తెలిపారు.